# సింగరేణిలో వేతనం ఆగదు..

- కోలిండియాతో సంబంధం లేదు
- చెల్లించేందుకే యాజమాన్యం అంగీకారం
- కార్మికులు ఆందోళన చెందాల్సిన పని లేదు
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

రామవరం, అక్టోబర్ 2: కోర్టు ఆదేశాలతో కోలిండియాలో నిలిచి పోయిన వేతనాలతో సింగరేణి కార్మికులకు సంబంధం లేదని, ఇక్కడ ఈ నెల 3నే వేతనాలు చెల్లించేందుకు సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ (పా, ఫైనాన్స్) బలరాం అంగీకరించారని గుర్తింపు కార్మిక సంఘం, టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రా వ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. సోమవారం సీఅండ్ఎండీని కలిసి కార్మికుల వేతనాలు ఆపవద్దని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీంతో కార్మికులకు వేతనాల చెల్లింపునకు హామీ ఇచ్చారని చెప్పారు. కోలిండియాలో అధికారుల సంఘం ప్రతినిధులు కార్మికుల 11వ వేతన ఒప్పందంలో వేతనాలు డీపీఏ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా పెంచారని కోర్టుకు వెళ్లడంతో, జబల్‌పూర్ హైకోర్టు పెరిగిన వేతనాలు అమలు చేయరాదని తీర్పు ఇచ్చిందని చెప్పారు. దీంతో కోలిండియాలో వేతనాలు నిలిపి వేస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేశారని చెప్పారు. సింగరేణిలో శాప్‌లో కూడా కార్మికుల వేతనాల పే స్లిప్ వెల్లడి కాని విషయంపై కూడా యాజమాన్యాన్ని కలిసినట్లు చెప్పారు. దీంతో వెంటనే వేతనాలు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. వేతనాలపై కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య

కొత్త వేతనాలు యథావిధిగా చెల్లిస్తారని తెలిపారు. ఇందుకు యాజమాన్యం అంగీకరించడం పై కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ అనుభవం ఉందని చెప్పుకు నే జాతీయ కార్మిక సంఘాల నాయకులు అవగాహనా రాహిత్యంతో చేసుకున్న ఒప్పందాల వల్లే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని ఆరోపించారు. కార్మికులు జాతీయ కార్మిక సం ఘాల నాయకుల విధానాలు అర్థం చేసుకోవాలని కోరారు. టీబీజీకేఎస్, కేసీఆర్ కార్మికులకు అండగా ఉంటున్నారని చెప్పారు. కార్మికులకు వేతనాలు యథావిధిగా చెల్లించేలా కృషి చేసిన తమ గౌరవ అధ్యక్షురాలు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏ నుగు రవీందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, బ్రాంచ్ కార్యర్శి పానగంటి సత్తయ్య, భూపతి అశోక్ ఉన్నారు.



గనిని తనిఖీ చేస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

## గనుల తనిఖీ

గోదావరిఖని, అక్టోబర్ 2: ఆర్జీ-1 ఏరియా జీడీకే-2, 2ఏ, 5 గనిని సోమవారం జీఎం చింతల శ్రీనివాస్ తనిఖీ చేశారు. గని వ్యూ పాయింట్‌ను సందర్శించారు. ఉత్పత్తి పెంపుదల దిశగా కృషఇ చేయాలని తగిన సూచనలు చేశారు. అలాగే ఫైర్ ఫైటింగ్ పనులు ఎలా చేపడుతున్నారో తనిఖీ చేసి తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేవించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మేనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## మాజీ గవర్నర్లకు సన్మానం



వాసవీ క్లబ్ మాజీ గవర్నర్లను సన్మానిస్తున్న సభ్యులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 2 : అంతర్జాతీయ వాసవీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇప్పటివరకు వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్లుగా పని చేసిన కటుకం హరీశ్ బాబు, సిరిపురం రాజేశ్, ముక్తా శ్రీనివాస్, కొండా చంద్రశేఖర్‌ను సోమవారం వాసవీ వివిధ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు నల్మాసు ప్రవీణ్, కార్యదర్శి యెర్రం వెంకటేశ్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయివర్ధన్, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు అయిత శ్రీనివాస్, కోశాధికారి కొడిత్యాల ప్రసాద్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మోటూరి సరిత, కార్యదర్శి రేణికుంట్ల స్వప్న, కోశాధికారి బోనగిరి లావణ్య, విజయం టీచర్స్ క్లబ్ అధ్యక్షురాలు దైద సరిత, కార్యదర్శి పుత్తూరి సరిత, కాచం సతీశ్, కేశెట్టి వంశీకృష్ణ, గౌరిశెట్టి ధనలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంతోనే 'గోదావరి' కలుషితం

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 2: గోదావరిలో నురుగ నీటి పాయ కనబడిందని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నిర్లక్ష్యంతోనే నీరు కలుషితమవుతోందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. స్థానిక పరిశ్రమల నుంచి కలుషిత నీరు, వ్యర్థాలు, రసాయనాలు నేరుగా గోదావరిలో కలుస్తున్నాయని, దీనిని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని చెప్పారు. వెంటనే పట్టించుకోవాలని కోరారు.



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

## బీఆర్ఎస్ హయాంలోనే పట్టాలు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 2: సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పరుచుకున్న వారికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పట్టాలు అందుతున్నాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండు వార్డులకు చెందిన 70 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సోమవారం పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు సింగరేణి పట్టాల విషయం పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో సింగరేణి స్థలాల్లో పట్టాలు మంజూరవుతున్నాయని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



గోదావరిఖని: చెత్తను శుభ్రం చేస్తున్న కార్మికులు

రెబ్బెన, అక్టోబర్ 2: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో ఉన్న తెలంగాణభవన్‌లో సోమవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, జీఎం కమిటీ సభ్యుడు మారిన వెంకటేశ్, కమిటీ సభ్యుడు యుగేంధర్, మహేశ్, ఓరం కిరణ్, సాగర్, దస్తగిరి, దుంపల బాపు, ఉన్నారు.

### ఆర్జీ-1 ఏరియాలో..

గోదావరిఖని, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పరిసరాల పరిశుభ్రత, స్క్రాప్ డిస్పోజల్, క్లియరింగ్ పెండింగ్ ఫైల్స్ ఇన్ ఆఫీస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై జీడీకే-2, 2ఏ, 5లో ప్రారంభించారు. పని ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీవో చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మేనేజర్ అనిల్ గబలె, శ్రీనివాస్, అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

- స్వచ్ఛతా హీ సేవ స్పెషల్ క్యాంపెయిన్ లో ఆయా ఏరియాల అధికారుల పిలుపు

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 2: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని డివిజన్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ ఉద్యోగులకు సూచించారు. సోమవారం సెక్టార్-3 డిస్పెన్సరీలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుంచి 31వ తేదీ వరకు పని స్థలాల్లో పరిసరాల శుభ్రత, కార్యాలయాలు, కాలనీల సుందరీకరణలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఆనంతరం దవాఖాన ఆవరణలో అధికారులతో కలిసి జీఎం చీపుర్లతో చెత్తాచెదారాన్ని ఊడ్చి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బీ. రవీందర్, డీజీఎం(ప) జీ. రాజేంద్రప్రసాద్, డీజీఎం (సి) ధనుంజయ్, డీజీఎం(ఎ) ఎర్రన్న, డీజీఎం(స్టోర్స్) సుజన్‌మెహ్రా, డీజీఎం హరినారాయణ, పీఈ రాజాజీ, డాక్టర్ మహిపాల్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



యైటింక్లయిన్ కాలనీ: చెత్తను శుభ్రం చేస్తున్న జీఎం, అధికారులు

మందమర్రి, అక్టోబర్ 2: పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని, ఇండ్లతో పాటు పరిసరాలు, పని చేసే కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ సూచించారు. స్వచ్ఛతా హీ సేవా స్పెషల్ క్యాంపెయిన్ 3.0 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రమదానంతో కార్యాలయ పరిసరాలను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. అ సందర్భంగా పీఎం శ్యాంసుందర్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సివిల్ డీజీఎం శ్రీనివాసులు, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేశ్, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్, సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, సివిల్ ఎస్ఈ జయప్రకాశ్, కాసిపేట సేఫ్టీ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### భూపాలపల్లి ఏరియాలో..

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 2: వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి ఏరియా



మందమర్రి: శుభ్రం చేస్తున్న అధికారులు

జీఎం బళ్లారి శ్రీనివాస రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛతా 3.0ను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం కేటీకే ఓసీ-2 గనిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏరియా జీఎం శ్రీనివాస రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతా పక్వాడా ప్రతిజ్ఞ ను అధికారులతో కలిసి జీఎం చేశారు. కేటీకే ఓసీ-2 గని ప్రాంతంలో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రతి రోజు పని ప్రదేశాల్లో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు. ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఎస్‌వోటూ జీఎం




భూపాలపల్లి రూరల్: పరిసరాలు శుభ్రం చేస్తున్న అధికారులు

వెంకటయ్య, ప్రాజెక్ట్ అధికారి వెంకట రామి రెడ్డి, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

### జైపూర్ ఎస్టీపీపీలో..

జైపూర్, అక్టోబర్ 2: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జీఎం బస్వి రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత మూడో చరణంలో భాగంగా సోమవారం ఎస్టీపీపీలో గుర్తించిన పలు ప్రదేశాల్లో పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ఈనెల 1 నుంచి 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం ఎన్విరాన్మెంటల్ అధికారి వాసుదేవమూర్తి, డీజీఎం సివిల్ ఆజీజుల్లా ఖాన్, సీఎంవోఏఐ నాయకులు సముద్రాల శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు చుక్కల శ్రీనివాస్, మేనేజర్ ఫారెస్ట్రీ చంద్రమణి, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు